విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 09, డిసెంబర్ 2022

ఆంధ్రప్రదేశ్‌ను అప్పులపాలు చేసిన సీఎం జగన్

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: టిడ్కో ఇళ్లను వెంటనే పూర్తి చేసి లబ్ధి దారులను ఇవ్వాలని సీపీఐ జిల్లా కార్యదర్శి జాఫర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆపార్టీ నగర సమితి ఆధ్వర్యంలో సీపీఐ, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు గురువారం జిల్లా కేంద్రంలోని నగర పాలక సంస్థ కార్యాలయం ఎదుట టిడ్కో ఇళ్ళ లబ్ధిదారులతో కలసి ధర్నా నిర్వహించారు. సీపీఐ అనుబంధం ఎఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా కార్యదర్శి జాఫర్, నగర కార్యదర్శి శ్రీరాములు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జాఫర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేద ప్రజలు తలదాచుకకోడానికి నిలువ నీడ లేకుండా చేస్తున్నాడని మండిపడ్డారు. టిడ్కో ఇళ్ళ నిర్మాణాలను గత ప్రభుత్వం 80 శాతం పూర్తి చేస్తే మూడున్నరేళ్ల అధికారంలో ఉన్న వైసిపి ప్రభుత్వం 20 శాతం పూర్తి చేయలేక పోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు లింగమయ్య, ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షకార్యదర్శులు

కుల్లాయ్ స్వామి, చిరంజీవి,ఏఐటీయూసీ నాయకులు కృష్ణుడు,శ్రీనివాసులు,సీపీఐ జిల్లా సమితి సభ్యులు బంగారు బాషా, ఎల్లుట్ల నారాయణస్వామి, జయలక్ష్మి, ఏపి మహిళా సమాఖ్య జిల్లా గౌరవ అధ్యక్షులు వరలక్ష్మి, నగర అధ్యక్షకార్యదర్శులు జానకి, కుర్షిద బేగం, సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు ప్రసాద్ గౌడ్,బాలయ్య,రమేష్,మునాఫ్, నాగప్ప,ఫక్రుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందనలు

విశాలాంధ్ర-ఉరవకొండ: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో జరిగిన ఎస్కే యూనివర్సిటీ పరిధిలోని అంతర్ కళాశాలల గ్రూప్ సి పోటీలలో ఉరవకొండ మహాత్మా డిగ్రీ కళాశాల విద్యార్థులు హాకీ మరియు చెస్ క్రీడలలో ప్రతిభ కనబరచడంతో గురువారం కళాశాలలో కరస్పాండెంట్ షాజహాన్, ప్రిన్సిపల్ బసవరాజు, ఏవో కేకే ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుడు వన్నూరు స్వామి, కళాశాల సిబ్బంది విద్యార్థులు క్రీడాకారులను అభినందించారు. హాకీలో రాముడు, చెస్ లో సాయి పన్నీంద్ర గెలుపొందడంతో వీరు ఎస్కే యూనివర్సిటీ టీంకు ఎంపికయ్యారు.

పెట్రోల్ పైపులను కత్తిరించిన దుండగులు

ఆందోళన వ్యక్తం చేసిన అయ్యప్ప భక్తులు

విశాలాంధ్ర-ఉరవకొండ: పట్టణంలో అయ్యప్ప స్వామి భక్తుల మోటార్ బైకులు కు సంబంధించిన పెట్రోల్ సరఫరా చేసే పైపులను ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు కత్తిరించడంతో పెట్రోల్ మొత్తం నేల పాలయ్యింది. దీంతో అయ్యప్ప స్వామి భక్తులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి అయ్యప్ప స్వామి దేవాలయంలో భక్తులు పూజలు చేస్తుండగా దేవాలయం బయట పార్కింగ్ చేసిన దాదాపు 20 మోటార్ బైకులకు సంబంధించిన పెట్రోల్ సరఫరా అయ్యే పైపులను కత్తిరించడం జరిగింది. ఈ సంఘటనపై గురువారం ఉదయం అయ్యప్ప స్వామి భక్తులు ఉరవకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. దుండగులను గుర్తించి శిక్షించాలని పేర్కొన్నారు.

క్రీడాకారులకు క్రీడా దుస్తుల వితరణ

విశాలాంధ్ర-రాప్తాడు: మండలంలోని జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న ఖోఖో క్రీడాకారులకు వైసీపీ అనంతపురం నగర అధ్యక్షుడు చింతా సోమశేఖర్ రెడ్డి గురువారం క్రీడా దుస్తులను వితరణ చేసి క్రీడాకారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల పిడి ఎన్. కేశవమూర్తి, ఖోఖో సీనియర్ క్రీడాకారుడు చిట్రా ఆదినారాయణ సోమశేఖర్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

ఫుడ్ పాయిజన్ పై విచారణ జరపాలి

విశాలాంధ్ర-శింగనమల: మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ ముందు అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో పూర్తిస్థాయిలో విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ నాయకులు ఎం ఆదినారాయణ, సిపిఐ నాయకులు మధు యాదవ్, తెలుగు యువత అధికార ప్రతినిధి బ్యాల్ల సుదర్శన్, భారతీయ భీమ్సేన వ్యవస్థాపక అధ్యక్షులు తరిమెల జై భీమ్ రామాంజనేయులు, బెస్త సాధికార కమిటీ పార్లమెంట్ అధ్యక్షులు బెస్త అమర్నాథ్, వాణిజ్య విభాగం కార్యదర్శి దేరంగుల శంకరయ్య, మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ గౌస్ లో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి మసూద్ వలి, ఎం రవి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యతలేని గోరుముద్ద

విశాలాంధ్ర -రాయదుర్గం: మండలంలోని 74 ఉడేగోళం జడ్పీ హెచ్ సి పాఠశాలను ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజు, తాలూకా అధ్యక్షుడు అంజి గురువారం భోజనం నాణ్యతను పరిశీలించారు. గోరుముద్ద పతకం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం వైఫల్యం చెందిందని ఏఐఎస్ఎఫ్ నాయకులు రాజు, అంజి ఆవేదన వ్యక్తం చేశారు. పేద బడుగు బలహీన వర్గాలకు విద్యాభ్యాసం కోసం చేపట్టిన ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం హామీలు నేడు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల భోజనం నీళ్ల రసం నాసిరకం బియ్యంతో అన్నం పెట్టడం తీరుపై మండిపడ్డారు. ఏఐఎస్ఎఫ్ నాయకులు శివ, వంశీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సెక్రెటరీగా సాల్మన్ విజయ్ రాజ్ ఎన్నిక

విశాలాంధ్ర-గుంతకల్లు : యునైటెడ్ క్రిస్టియన్ వెల్ఫేర్ ఫోరం ఎన్నికల ప్రక్రియలో గురువారం యు. సి .డబ్ల్యూ. ఎఫ్ జనరల్ సెక్రెటరీగా రెవ. ఏ.పీ. సాల్మన్ విజయరాజ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అదే విధంగా ఆర్గనైజింగ్ సెక్రటరీగా పాస్టర్ పి.వై.ఇమ్మానుయేలు, అసిస్టెంట్ సెక్రటేరిలుగా పాస్టర్ పి.మనోహర్ , పాస్టర్ పి.యేసుదాసు, పాస్టర్ జి.సురేష్ లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారి ఎన్. మైఖేల్ శ్యామ్ సుందర్ తెలిపారు. యు.సి.డబ్ల్యూ. ఎఫ్ చర్చిల పాస్టర్లు,మెయిన్ లైన్ చర్చిలైన ఎస్. పి. జి ,ఆర్ .సి .ఎం ప్రతినిధులు పాల్గొన్నారు.

న్యాయమూర్తిని కలిసిన జిల్లా కలెక్టర్

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: స్థానిక ఆర్.అండ్.బి వసతి గృహము నందు రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ కంచిరెడ్డి సురేశ్ రెడ్డి గారిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి.

గ్రామ అభివృద్ధికి తోడ్పడదాం

విశాలాంధ్ర-శెట్టూరు: సుపరిపాలనతో కూడిన గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు తోడ్పాడాలని ఎంపీపీ లక్ష్మీదేవి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయం నందు గురువారం మండల వ్యాప్తంగా గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులు కు పంచాయతిల అభివృద్ధి సమగ్ర స్థానిక ప్రణాళిక శిక్షణ తరగతులు ప్రారంభించారు. వైస్ ఎంపీపీ చెవుల కిష్టప్ప, ఇంచార్జ్ ఎంపీడీఓ గంగావతి, ఇంచార్జ్ తాహసిల్దార్, మహేశ్వర్ రెడ్డి, గ్రామ సర్పంచులు, సత్యనారాయణ రెడ్డి, ఈరన్న, కుమార్, ఎంపీటీసీ నరసింహులు, ఎంఈఓ శ్రీధర్, కాంచన, ఏపిఎం సదనప్ప, ఏపీవో రమేష్, సూపర్వైజర్ రాధమ్మ,, పంచాయతీ కార్యదర్శి బొమ్మలింగ, రుద్రన్న, మంజుల, నరేష్ బాబు, చంద్రశేఖర్, నరేష్, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తాహశీల్దార్లకు ఘన సన్మానం

విశాలాంధ్ర-గుంతకల్లు : మండల రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ లుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల రీ-సర్వే డిప్యూటీ తహశీల్దార్లుగా పదోన్నతి పొందిన ఆదినారయణ ,శేక్షావలి లకు గురువారం తహశీల్దారు కార్యాలయంలో ఘనంగా గుంతకల్లు తాహశీల్దార్ బి.రాము సన్మాన కార్యక్రమము నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ డిటి సుబ్బలక్ష్మి,మండల సర్వేయరు మారెప్ప,విఆర్ ఓ లు, వి ఎస్ లు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

12న ధర్నాను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-ఉరవకొండ: అధిక వర్షాలతో పంటలు నష్టపోయిన రైతులకు పరిహారం అందించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 12వ తేదీన సిపిఐ మరియు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం సంయుక్తంగా నిర్వహిస్తున్న కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో రైతులు తరలి రావాలని ఉరవకొండ తాలూకా సిపిఐ పార్టీ సహాయ కార్యదర్శి వన్నూరు సాహెబ్ పేర్కొన్నారు. ఆందోళనకు సంబంధించిన కరపత్రాలను గురువారం వజ్రకరూరు మండల కేంద్రంలో సిపిఐ పార్టీ మరియు రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, సహాయ కార్యదర్శి బి. హనుమంతు, పార్టీ నాయకులు రసూల్, షబ్బీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ విజయం పట్ల హర్షం

విశాలాంధ్ర- రాయదుర్గం: గుజరాత్ ఎన్నికలలో ఏడవసారి వరుస విజయభేరితో భారతీయ జనతా పార్టీ కైవసం చేసుకున్న ఎన్నికల్లో ఘన విజయం సాధించిన సందర్భంగా రాయదుర్గం పట్టణంలోని భారతీయ జనత పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు జింకా వసుంధర దేవి, పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి ఘన విజయం ఒక్క గుజరాత్ లోనే కాకుండా దేశవ్యాప్తంగా విజయభేరి మోగించాలని భారతీయ జనతా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆకాంక్షించారు. ఉచిత పథకాలకు ఆశపడకుండా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వాన్ని ఎన్నుకున్న గుజరాత్ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

విద్యార్థుల పోరాట విజయం

విశాలాంధ్ర-అనంతపురం అర్బన్: ఎస్కేయు న్యాయశాస్త్ర విభాగంలో ప్రవేశాలను రద్దు చేస్తూ యూనివర్సిటీ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవడం హర్షనీయమని ఎఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కుళ్ళాయ్ స్వామి, చిరంజీవి సంయుక్తంగా పేర్కొన్నారు. ఈ మేరకు యునివర్సిటీ క్యాంపస్ లో గురువారం విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇప్పటికైనా ఎస్కేయు వైస్ ఛాన్సలర్ రామక్రిష్ణ రెడ్డి విద్యార్థి వ్యతిరేక విధానాల తీసుకోవడం మానుకోవాలని హితవు పలికారు. శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో 2022 - 23 నుండి న్యాయ శాస్త్ర విభాగంలో ప్రవేశాలను రద్దు చేయాలని ఉన్నత విద్యా మండలికి యూనివర్సిటీ అధికారులు లేఖ రాయడం జరిగిందని గుర్తుశారు. ఏఐఎస్ఎఫ్ తోపాటు విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున ఉద్యమించడంతో వర్సిటీ అధికారులు వెనక్కు తగ్గారన్నారు. యూనివర్సిటీలో ఏదైనా ఒక నిర్ణయం తీసుకునే సందర్భంలో విద్యార్థి సంఘాల నాయకులు,బోధన, బోధనేతర సిబ్బందితో సంప్రదించి నిర్ణయం తీసుకోవాలన్నారు. వర్సిటీ అధికారుల ఏకపక్ష నిర్ణయాలతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురౌతున్నారని అసహనం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్ణయాలు మానుకోవాలని. హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు నటరాజ్,రజిని,ఉమామహేష్, ఆనంద్, దిలీప్,మారుతి తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-బ్రహ్మసముద్రం: లా ప్రవేశాలను రద్దు చేస్తూ తీసుకున్న నిర్ణయాన్ని యూనివర్సిటీ అధికారులు వెనక్కి తీసుకోవడం హర్షనీయం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యులు హనుమంతు పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి వారు మాట్లాడుతూ ఇప్పటికైనా వైస్ ఛాన్సలర్ విద్యార్థి వ్యతిరేక విధానాల తీసుకోవడం మానుకోవాలి,

రాయలసీమ జిల్లాలో ఎంతో ప్రాముఖ్యత చెందిన శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో 2022 23 నుండి లా ప్రదేశాలను రద్దు చేయాలని ఉన్నత విద్యా మండలికి యూనివర్సిటీ అధికారులు లేఖ రాయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ పట్టణ ఉపాధ్యక్షులు సిద్ధార్థ్, నాయకులు బాలు, నాని, చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

ఉరవకొండ: ఎస్కే యూనివర్సిటీ న్యాయశాస్త్ర విభాగంలో ప్రవేశాలను రద్దు చేస్తూ అధికారులు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవడం పట్ల ఉరవకొండ ఏఐఎస్ఎఫ్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో విద్యార్థి సంఘ నాయకులు చిరంజీవి మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్ విద్యార్థి వ్యతిరేక విధానాల తీసుకోవడం ఇప్పటికైనా మానుకోవాలన్నారు. ఎస్కేయూలో 2022 - 23 నుండి న్యాయ శాస్త్ర విభాగంలో ప్రవేశాలను రద్దు చేయాలని, ఉన్నత విద్యా మండలికి యూనివర్సిటీ అధికారులు లేఖ రాయడం జరిగిందని తెలిపారు. విద్యార్థి సంఘాలు ఉద్యమించడంతో అధికారులు నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రమోద్,నిధి, సుమంత్, సురేంద్ర పాల్గొన్నారు.

రాయలసీమ ద్రోహి సీఎం జగన్

విశాలాంధ్ర- బ్రహ్మసముద్రం: రాష్ట్రంలో అధికారం చేపట్టిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాయలసీమకు తీరని ద్రోహం చేసిందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున , నియోజకవర్గ కార్యదర్శి గోపాల్ ఆరోపించారు. గురువారం కళ్యాణదుర్గంలోని సిపిఐ కార్యాలయంలో వారు విలేకరులతో మాట్లాడుతూ జయహో బీసీ అంటూ విజయవాడలో చేపట్టిన వైసిపి కార్యక్రమం ఆ పార్టీ పరిపాలన విధానాన్ని, డొల్లతనాన్ని తేట తెల్లం చేసిందని గుర్తు చేశారు.

గడిచిన మూడున్నరేళ్లలో అధికారంలో ఉన్న జగన్ ప్రభుత్వం రాయలసీమకు తీరని ద్రోహం చేసిందని గుర్తు చేశారు. కర్నూలు, అనంతపురం, చిత్తూరు జిల్లాలకు సాగునీరు అందించే హంద్రీనీవాను ముందుకు సాగనివ్వకుండా నిధులు మంజూరు చేయకుండా రైతుల నోట్లో మట్టి కొట్టారని దుయ్యబట్టారు. మూడు రాజధానులంటూ ప్రగల్భాలు చెప్పే జగన్మోహన్ రెడ్డి ఒక్కచోట కూడా అభివృద్ధి చేయకపోవడం నిజం కాదా అని నిలదీశారు. కర్నూలులో హైకోర్టు పెట్టాలని ఆలోచన చేసిన జగన్ ప్రభుత్వం ఇందుకోసం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం ఇక్కడి ప్రజలను మోసగించినట్లు కాదా అని ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో సిపిఐ నాయకులు నరసింహులు, ఓంకార్ ,అశ్వర్థ, హనుమంతు, బుడేయన్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: కర్నూలు జిల్లా ఆత్మకూరులో ఈనెల 9వ తేదీ నుంచి మూడు రోజులపాటు జరిగే రాష్ట్రస్థాయి ఖో ఖో పోటీలలో అండర్ 18 బాలికల జిల్లా జట్టు అత్యంత ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎదగాలని ఉరవకొండ మండలం మోపిడి ప్రభుత్వ హైస్కూల్ వ్యాయామ ఉపాధ్యాయుడు ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా జట్టుకు ప్రత్యేక శిక్షణ ఇవ్వాలని ఖో ఖో జిల్లా కార్యదర్శి నిరంజన్ రెడ్డి, అధ్యక్షులు పుల్లారెడ్డి సలహాలు సూచనలు మేరకు గత పది రోజులుగా మోపిడి గ్రామంలోని సంజప్ప తాత దేవాలయం మైదానంలో శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. బాలికలకు పది రోజులపాటు శిక్షణ ఇవ్వడానికి గ్రామ పెద్దలు యొక్క సహాయ సహకారాలు మరువ లేనివని, శిక్షణ కాలంలో గ్రామ పెద్ద జగన్నాథ్,జ్యోతి దంపతులు క్రీడాకారులకు భోజన ఏర్పాటు చేశారన్నారు. అలాగే క్రీడ మైదానం ఇవ్వడానికి కూడా దేవాలయ కమిటీ పెద్దలు ధనంజయ మరియు రాజ్ కుమార్ సహాయం చేశారని, రాష్ట్రస్థాయి పోటీలకు వెళ్లే బాలికల జట్టుకు గ్రామ సర్పంచ్ సిద్ధప్ప ఆర్థిక సహాయ సహకారాలు అందించారని, వీరితోపాటు స్కూల్ చైర్మన్ సతీష్, ఉపసర్పంచ్ లీలప్ప, సంజయ్ కూడా వారి వంతు సహాయ సహకారాలను అందించారని ప్రభాకర్ తెలిపారు. శిక్షణ కాలంలో ఏర్పాట్లు చేసిన గ్రామ పెద్దలను జిల్లా క్రీడాకారులు సన్మానం చేశారు.

రైతు హామీలను విస్మరించిన పాలక ప్రభుత్వాలు

విశాలాంధ్ర-రాయదుర్గం: రైతుల హామీలను విస్మరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు స్వామినాథన్ కమిటీ సిఫారసు అమలు చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం. నాగర్జున పట్టణంలోని వినాయక సర్కిల్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు రైతు సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య వైఖరి తీరు పై మండిపడ్డారు. రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని, రైతుల పండించిన పంటకు సరైన గిట్టుబాటు ధర కల్పిస్తామని, దానికోసం ధరల నిధులు ఏర్పాటు చేస్తామని, రైతుల పట్ల అనేక హామీలు అమలుపరిచిన ప్రభుత్వాలు అధికారంతో గద్దెనెక్కిన ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను విస్మరించి నేడు పాలక ప్రభుత్వాల విధానాలు రైతాంగానికి పూర్తిగా వ్యతిరేకంగా వివరిస్తున్నారు. ప్రతి రైతుకు రెండు లక్షల అప్పుల భారాన్ని మోపిస్తున్నారని, ఆర్థిక నిపుణులు నివేదికలను వెల్లడించిన రైతులు ఆత్మహత్యలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈనెల 12వ

తేదీనా జిల్లా కలెక్టర్ జరిగే ధర్నాలో రైతుల పెద్ద ఎత్తునపాల్గొని విజయవంతం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి, దుర్గన్న, గురుస్వామి, రామాంజి, నరసింహులు, శీన తదితరులు నాయకులు పాల్గొన్నారు.

విద్యార్థుల అభినందన సమావేశం

విశాలాంధ్ర-డి. హీరేహాళ్: మండలంలోని గోడిసెలపల్లి గ్రామంలో విద్యార్థుల అభినందన సమావేశంను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి అధ్యక్షతన గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథితులుగా వైసిపి నాయకులు రాళ్ల తిమ్మారెడ్డి హాజరై విద్యార్థులకు బహుతులు అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి కూడా అద్భుతమైన నైపుణ్యాలు కలిగిఉన్నారని, వాటిని వెలికితీసి అద్భుత ఫలితాలు సాధించాలని తెలిపారు. గ్రామ స్థాయిలో కనబరిచిన విద్యార్థులు మండల స్థాయికి వెళ్లాలని, మండల స్థాయికి వెళ్లిని విద్యార్థులు జిల్లా స్థాయికి వెళ్లాలని, జిల్లా స్థాయికి వెళ్లిని విద్యార్థులు రాష్ట్ర స్థాయికి వెళ్లాలని తెలియజేస్తూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. చెకుముకి పరీక్షలో అరవింద్, స్వీటీ, కస్తూరి జిల్లా స్థాయికి ఎంపికైయారని, జిల్లా స్థాయిలో వీరికి 11 వ తేది పరీక్ష ఉండున్నట్లు తెలిపారు. క్రీడారంగంలో కే.అనిల్ కుమార్ రాష్ట్ర స్థాయికి ఎంపికైయారని, బి. శివకుమార్ జిల్లా స్థాయికి ఎంపికైయారన్నారు. నియోజకవర్గం పరంగా 10 మంది విద్యార్థులు ఎంపికైయారని ఆయన తెలిపారు. గత రెండు సంవత్సరాలుగా పాఠశాలలో సైన్స్ ఉపాధ్యాయులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బంది పడుతున్న తరుణంలో తమ సొంత ఖర్చులతో ఒక ఉపాధ్యాయని నియమించి విద్యార్థుల చదువు పట్ల ఇంత దాతృత్వం చాటుతూ ఉన్న వైస్సార్సీపీ నాయకులు రాళ్ళ తిమ్మారెడ్డికి విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయ ఉపాధ్యయిని కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాళ్ళ రామలక్ష్మి, పాఠశాల చైర్మన్ బోయ వన్నూరస్వామి, ఉప సర్పంచ్ బోయ నారాయణ, పంచాయతీ కార్యదర్శి బి. రాజు, సచివాలయం సిబ్బంది, ఉపాధ్యాయ, ఉపాద్యానిలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జగన్ రెడ్డి రాజ్యంలో దళారుల బోజ్యం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: ఆంధ్రప్రదేశ్ లో జగన్ రెడ్డి రాజ్యంలో దళారుల బోజ్యం జరుగుతోందని పలుకుబడి ఉన్న వ్యాపారుల కు ఎలా డబ్బు సంపాదించుకోవాలో జగన్ ప్రభుత్వం మార్గం చూపిస్తుందని మాజీ మంత్రి టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు కాల్వ శ్రీనివాసులు వ్యాఖ్యానించారు. గురువారం మండలంలోని శ్రీరంగాపురం క్యాంపు గ్రామం వద్ద ఉన్న వరి ధాన్యాన్ని పరిశీలించారు. ధాన్యం కొనుగోలు విషయం ప్రభుత్వం ఒక ప్రవహసంగా మార్చిందని, గతంలో రైతు నుంచి దాన్నే మరకొరగా సేకరించిన ఆ సేకరణలో లోపాలు లోటుపాట్లు కనిపించాయని అన్నారు. కాళహస్తి కేంద్రంగా కొంతమంది వ్యాపారాలు రాయదుర్గం నియోజకవర్గం లోని కనేకల్, బొమ్మనహాల్ మండలాల నుంచి ప్రభుత్వం తరఫున ధాన్యం సేకరించి వాళ్లు సంచులు ఇవ్వలేదు. ఒక బస్తా కు తరుగు తీసేశారు. 150 రూపాయల వరకు తరుగు సంచి రూపంలో ఖర్చు రైతుకు నష్టం వాటిల్లిందని తెలిపారు. కొంతమంది

ప్రభుత్వానికి దాన్యం అమ్మిన అక్కడికి పోయిన ధాన్యంలో తేమ శాతం ఎక్కువగా ఉంది. లేకపోతే తరుగు ఎక్కువ ఉంది మీరు స్టాండర్డ్స్ ప్రకారం తీసుకు రాలేదని, ఒక్కొక్క లారీకి 50 వేల నుంచి 60 వేల రూపాయల తగ్గించి ఇచ్చిన సందర్భాలు ఉన్నాయని గుర్తు చేశారు. అంటే దళారుల రాజ్యం అయిపోయింది విమర్శించారు. టిడిపి మండలాల కన్వీనర్లు బలరాం రెడ్డి, హనుమంత్ రెడ్డి, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షులు ఎర్రగుంట్ల వెంకటేశులు, మాజీ కన్వీనర్ చలపతి, మాజీ డైరెక్టర్ నాగరాజు, టీడీపీ నాయకులు మాలపాటి ధనంజయ, పయవుల మోహన్, సల్లాపురం బాబు, తిప్పే స్వామి, నవీన్, సంగప్ప, గోవిందా, కావాలి రాము, సైకిల్ షాప్ హనుమంతు, మహిళ నాయకురాలు శ్యామల పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైసీపీలో చేరిక

విశాలాంధ్ర-కూడేరు: మండలం కొర్రకోడు గ్రామానికి చెందిన టిడిపి నాయకులు చాకలి నాగభూషణ మరియు వన్నూరు స్వామి టిడిపి పార్టీని వీడి ఉరవకొండ యువనేత ప్రణయ్ రెడ్డి అధ్వర్యంలో గురువారం వైఎస్సార్సీపీ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి పాలనలో విశ్వేశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ముఖ్యంగా కొర్రకోడు గ్రామంలో నాడు నేడు,నూతన రోడ్లు,సచివాలయం భవనం మరియు ఇతర అనేక అభివృద్ధి పనులకు ఆకర్షితులై వైఎస్సార్సీపీ పార్టీలోకి చేరుతున్నట్లు వారు తెలిపారు. సర్పంచ్ చంద్ర శేఖర్ యాదవ్, ఎంపిటిసి శివాలాల్ రెడ్డి, డీలర్ వెంకటేష్, వైఎస్సార్సీపీ నాయకులు శివానంద, చౌడప్ప పాల్గొన్నారు.

చంద్రబాబుతో మాజీ ఎమ్మెల్యే బేటీ

విశాలాంధ్ర-గుంతకల్లు : మాజీ సీఎం చంద్రబాబు నాయుడు నివాసంలో గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్ .జితేం ద్ర గౌడ్ బేటి అయ్యారు. బుధవారం సాయంత్రం ఏడు గంటల సమయంలో మాజీ ముఖ్యమంత్రి చంద్ర బాబు నాయుడు నివాసంలో ఆయనతో టిడిపి గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే ఆర్ జితేంద్ర గౌడ్ వన్ టూ వన్ కార్యక్రమంలో బేటి అయ్యారు.

ఈ సందర్భంగా జితేంద్ర గౌడ్ మాట్లాడుతూ నియోజవర్గంలో తెలుగుదేశం పార్టీ బలోపేతానికి సాయశక్తుల కృషి చేస్తున్నామని తెలిపారు. పార్టీ నాయకులను కార్యకర్తలను తెలుగుదేశం పార్టీ సభ్యులను కలుపుకొని జగన్ అరాచకాలను అక్రమాలపై క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలియజేస్తున్నామని తెలిపారు.

కంటి సమస్య ఉన్న అందరికీ పరీక్షలు

విశాలాంధ్రబ్యూరో-అనంతపురం: రాప్తాడు నియోజకవర్గంలో కంటి సమస్య ఉన్న అందరికీ పరీక్షలు చేయించి అవసరమైన వారికి ఉచితంగా ఆపరేషన్లు చేయించేలా చర్యలు తీసుకుంటామని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. బెంగళూరుకు చెందిన శంకర కంటి ఆస్పత్రి యాజమాన్యం వారు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి సహకారంతో గురువారం ఆత్మకూరులో కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ముందుగా గత వారంలో కంటి ఆపరేషన్లు చేయించుకున్న వారికి కళ్ల అద్దాలు, లెన్స్‌ను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు. మండల కన్వీనర్లు, ఎంపీపీలు, జడ్పీటీసీలు, వైస్ ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, చైర్మన్లు, డైరెక్టర్లు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలుడికి రక్త దానం

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలంలోని హవలిగి గ్రామానికి చెందిన ఒక 10 సంవత్సరాల బాబుకు అనారోగ్య సమస్యతో(జాన్డిస్) సమస్యతో అనంతపురం నందు ప్రభుత్వా హాస్పిటల్ లో చికిత్స కోసం వెళ్లగా ఆరోగ్యం బాగా క్షీణించిందని, తక్షనమే అరుదైన ఏబి పాజిటివ్ రక్తం కావలసి ఉండగా గురువారం అనంతపురం ఆపద్బాంధవ ట్రస్ట్ సభ్యులైన ఇంతియాజ్‌కు సంప్రదించగా వెంటనే స్పందిస్తూ అతని మిత్రుడు రక్తదాత సురేష్‌ని రక్తనిధికి పంపి రక్తదానం చేయించాడు. ఇందుకు గాను బాధిత కుటుంబ సభ్యులందరూ రక్తదాత సురేష్ కు, ఆపద్బాంధవ ట్రస్ట్ కు కృతజ్ఞతలు తెలిపారు.

అదనపు బాధ్యతలు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని ఏలంజి గ్రామ రెవెన్యూ అధికారి బాలాజీ నాయక్ కు గురువారం బోలనగుడ్డం గ్రామ రెవెన్యూ అదనపు బాధ్యతలు అప్పజెప్పారు. ఈ సందర్భంగా విఆర్వో బాలాజీ నాయక్ మాట్లాడుతూ రైతులకు ఎల్లప్పుడూ అందు బాటులో ఉండి సత్వరమే సమస్యను పరిష్కరిస్తామని తెలిపారు.

అసోసియేషన్ కార్యాలయం ప్రారంభం

విశాలాంధ్ర -జె ఎన్ టి యు ఏ: జవహర్లాల్ నెహ్రూ సాంకేతి ఇంజనీరింగ్ కళాశాల పరిపాలన భవనంలో పూర్వ విద్యార్థుల అసోసియేషన్ కార్యాలయాన్ని గురువారం ఉపకులపతి ఆచార్య జింక రంగా జనార్ధన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ.. కళాశాల ఇచ్చిన మేధో సంపత్తితో ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలను అధిరోహించడంతోపాటు దేశాభివృద్ధిలో తమదైన పాత్రను పోషిస్తూ ఉన్నారన్నారు. సొసైటీ అధ్యక్షులుగా ఆచార్య పి.సుజాత , ఆచార్య వి. శంకర్ , ఉపాధ్యక్షులుగా , ఆచార్య బి. దుర్గా ప్రసాద్ డైరెక్టర్ ఓటిపిఆర్ఐ, కార్యదర్శిగా, వి. రఘునాథ రెడ్డి , జాయింట్ సెక్రటరీగా, ఆచార్య సి. శోభాబిందు ట్రెజ రర్ ఎన్నికైనారు. కళాశాల పూర్వ విద్యార్థి మాజీ యూపీఎస్సీ మెంబర్ ఆచార్య వై. వెంకట రామి రెడ్డి ఆచార్య సాయి బాబా రెడ్డి , యూనివర్సిటీ డైరెక్టర్లు, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య భవాని విభాగాధిప తులు, డాక్టర్ జితేంద్ర గౌడ్ , అధ్యాపకులు ,పి ఆర్ ఓ డాక్టర్ యం. రామ శేఖర రెడ్డి పాల్గొన్నారు.

ఒరిజినల్ డాక్యుమెంటు పోయినది

20-03-2022వ తేదిన కూడేరు మండలం ముద్దలాపురం గ్రామనికి చెందిన ముచ్చర్ల వెంకటలక్ష్మి, భర్త ముచ్చర్ల వేణుగోపాల్ అనువారు పై తేదిన ముద్దలాపురం నుండీ కూడీరుకు ప్రయాణిస్తున్న సమయంలో పోగొట్టుకు పోయినది. ఎవరికైనా దొరికిన యెడల మాకు అందజేయగలరు. సెల్- 6305144544

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 09, డిసెంబర్ 2022

జగనన్న పాలన పై ప్రజల్లో సంతృప్తి

విశాలాంధ్ర- శెట్టూరు: నవరత్నాలు కార్యక్రమం ద్వారా ప్రతి ఇంటికి లబ్ధి చేర్చుకోవడం తో జగనన్న పాలన పై ప్రజల్లో సంతృప్తి వ్యక్తం అవుతుందని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి ఉష శ్రీ చరణ్ అన్నారు. గురువారం అనుంపల్లి గ్రామంలో గడప గడప మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. సర్పంచులు, ఎంపీటీసీలు, వైసిపి నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి జగనన్న ప్రభుత్వం ద్వారా ఈ మూడు సంవత్సరాలు చేకూర్చిన లబ్ధి గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మంత్రి ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ జగనన్న పాలనలో సంక్షేమ పథకం పొందిన ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారన్నారు. సర్పంచ్ పాలక్షి, పెరుగు పాలెం తిమ్మరాజు, సత్యనారాయణ రెడ్డి, నాగరాజ్, ఎంపీటీసీ ప్రకాష్, మాజీ సర్పంచ్ రమేష్, వైస్ ఎంపీపీ కిష్టప్ప, కో ఆప్షన్ నెంబర్ మన్సూర్, బాలాజీ శ్యాంసుందర్ చౌదరి, డిప్యూటీ తాహసిల్దార్ మహేశ్వర్ రెడ్డి , ఇంచార్జ్ ఎంపీడీవో గంగావతి, మండల్ ఇంజనీర్ కాంచన, మండల విద్యాశాఖ శ్రీధర్, ఏపీవో రమేష్, ఏపీఎం సదనప్ప , పంచాయతీ కార్యదర్శి రామాంజనేయులు, వైసిపి నాయకులు, డీలర్ పాలయ్య, సురేష్, పాలక్షి, రామన్న మారెప్ప, ఆశావర్కర్లు అంగన్వాడి టీచర్లు , గ్రామ వాలెంటర్లు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయిని అరికట్టాలి

విశాలాంధ్ర-గోరంట్ల: తెలుగుదేశం పార్టీ, రాష్ట్ర తెలుగు యువత అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు ఆదేశాల మేరకు గురువారం తెలుగు యువత హిందూపురం పార్లమెంట్ అధ్వర్యంలో గోరంట్ల పట్టణంలో పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ను డ్రగ్ డెన్ గా మార్చిన ఘనుడు జగన్ రెడ్డి,తెలుగు యువత

హిందూపురం పార్లమెంట్ 2014 - 19 మధ్యకాలంలో ఈస్ ఆఫ్ డూయింగ్ లో దేశంలోనే నెంబర్ 1 గా ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని జగన్ అధికారం చేపట్టాక డ్రగ్స్ ,గంజాయిలో వాడకంలో ఆంధ్రప్రదేశ్ ను దేశంలో నెంబర్ వన్ స్థానంలో పెట్టారని, యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించక పోవడం వలన నిరాశ నిస్పృహలతో ఉన్న ఆంధ్ర రాష్ట్ర యువత డ్రగ్స్ వైపు ఆకర్షితులు అవుతున్నారని, దీనికి కారణం రాష్ట్రంలో విచ్చల విడిగా డ్రగ్స్ మరియు గంజాయి అందుబాటులోకి రావడం వల్లే అని తెలుగు యువత నాయకులు పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని డ్రగ్స్ మరియు గంజాయి అమ్మకాలను ఉక్కు పాదంతో అణచివేయాలని హిందూపురం పార్లమెంట్ తెలుగు యువత నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి అంబులెన్స్ రమేష్, రాష్ట్ర కార్యదర్శి నరేష్ యాదవ్, పార్లమెంట్ కార్యనిర్వాహక కార్యదర్శులు సోమఘట్ట మంజునాథ్, యనమల గంగాధర్,గోరంట్ల తెలుగు యువత నవీన్,రఘు తదితరులు పాల్గొన్నారు

టీడీపీకి పట్టం కట్టండి

విశాలాంధ్ర - అగళి : రానున్నా ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. మండల పరిధిలోని ఇనగలూరు గ్రామపంచాయతీ లోని తోనసనపల్లి గ్రామాంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు గుండుమల తిప్పేస్వామి, జడ్పిటిసి ఉమేష్, కన్వీనర్ కుమారస్వామిలు ఇదేమి ఖర్మ రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మాజీ ఎంపీపీ నరసింహప్ప, మాజీ సింగల్విండో అధ్యక్షులు శ్రీనివాస్, బిసి సెల్ అధ్యక్షులు తిప్పేస్వామి, మాజీ సర్పంచులు శివకుమార్, రవికుమార్, మండల ప్రధాన కార్యదర్శి జయన్న తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయిపోటీలకు విద్యార్థి ఎంపిక

విశాలాంధ్ర -నల్లమాడ: స్థానిక ఆశ్రమ పాఠశాల విద్యార్థి కె.కుల్లాయప్పనాయక్ జాతీయ స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపికైన ట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సతీష్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 4 వ తేదీన నంద్యాల డిగ్రీ కళాశాలలో జరిగిన బేస్ బాల్ పోటీలలో ప్రతిభ చూపడంతో జాతీయ స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన ట్లు తెలిపారు. డిటిడబ్ల్యూ అన్నదొర, డీఎస్ టి బ్ల్యూ మోహన్ రామ్,హెచ్చ్ బ్ల్యూఓ సత్యనారాయణ, విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

బీజేపీ నాయకుల సంబరాలు

విశాలాంధ్ర - అగళి : మడకశిర రూరల్ మండలం అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో

గురువారం గుజరాత్ రాష్ట్రంలో వరసగా ఏడవ సారి అసెంబ్లీ ఎన్నికలలో విజయదుందుభి మోగించిన భారతీయ జనతా పార్టీ ముఖ్యమంత్రి పటేల్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ మడకశిర రూరల్ మండలం అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో భాజపా నాయకులు సంబరాలు జరుపుకొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీ కేంద్రంలో చేపట్టిన సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్శితులై గుజరాత్ రాష్ట్రంలో ప్రజలు అత్యధిక మెజారిటీ తో పట్టాం కట్టరన్నారు. ఈసందర్బంగా మిఠాయిలు పంచుకొని సంబరాలు చేసుకోన్నారు. కిసాన్ మోర్చారాయలసీమ జోనల్ ఇంచార్జ్ ఎస్.చంద్రశేఖర్, కిసన్మోర్చా కార్యదర్శి చిదానంద నాయుడు, డాక్టర్ వెంకటేష్ గుప్తా, చిన్ని, నారాయణ, నరసింహప్ప, రాజు, లక్ష్మీనారణనరేష్ గౌడ్, ఆంజనేయులు, ప్రభుగంగమ్మ, కవిత తదితరులు పాల్గొని విజయోత్సవ సంబరాలు చేసుకున్నారు.

లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు పంపిణీ

విశాలాంధ్ర - హిందూపురం: పట్టణంలోని మోడల్ కాలనీ 11 వై వార్డు సచివాలయంలో వార్డు కౌన్సిలర్ అంజలి రమేష్ రెడ్డి చేతులు మీదుగా ఓటిఎస్

పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు రిజిస్టర్ డాక్యుమెంట్లను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి రాష్ట్ర నాయకులు మినిస్ట్రీ ఆఫ్ అగ్రికల్చర్ సెంట్రల్ సీడ్ డైరెక్టర్ రమేష్ రెడ్డి, టిపిఆర్ఓ కిష్టప్ప నోడల్ ఆఫీసర్ వరలక్ష్మి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షులు రవితేజారెడ్డి, బిజెపి పట్టణ ఉపాధ్యక్షుడు శ్రీరాములు, నాగేంద్ర, సచివాలయం అడ్మిన్ లోకేష్, వార్డు రెవెన్యూ ఆఫీసర్ వెంకట సాయి, ప్లానింగ్ సెక్రటరీ అంబిక, మహిళా పోలీస్ ప్రభావతి, మంజు, మురళి, రామాంజనేయులు తోపాటు సచివాలయం సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు పాల్గొన్నారు.

అయ్యప్ప స్వాములకు అన్నదానం

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: రాప్తాడు నియోజకవర్గం చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని చెన్నకేశవ స్వామి దేవాలయంలో గురువారం రామగిరి సిఐ చిన్న గౌస్, సి కె పల్లి ఎస్సై శ్రీధర్ల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. దాదాపు 40 మంది అయ్యప్ప స్వాములకు భిక్ష ను స్వయంగా సిఐ చిన్న గౌస్ పర్యవేక్షించారు. గత నెలలో కూడా ఇదే విధంగా ఇతర రాష్ట్రాల నుండి కాలినడకన శబరిమలకు వెళుతున్న అయ్యప్ప స్వామి మాలదారుల స్వాములను గుర్తించిన సిఐ చిన్న గౌస్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక పోలీసులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి

విశాలాంధ్ర-బుక్కపట్నం: గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు అధికారులు కలసి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని జిల్లా అభివృద్ధి అధికారి శివారెడ్డి, ఎంపీపీ శ్రీధర్ రెడ్డిలు తెలిపారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో

గ్రామాల అభివృద్ధి ప్రణాళికలపై సర్పంచులు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బందికి, అధికారులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి ప్రజా ప్రతినిధులు అధికారులతో సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి పనులు ప్రణాళికలు సిద్ధం చేసి అధికారులకు తెలియజేసి గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి చేసుకోవాలని తెలిపారు. ఎంపీడీవో శ్రీనివాసులు , ఈవోఆర్డి ఇందిరాబాల , జడ్పిటిసి శ్రీలత గోవర్ధన్ రెడ్డి , అగ్రి అడ్వైజరీ చైర్మన్ చౌదరి , సర్పంచులు, ఎంపీటీసీలు , తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఉపాధ్యక్షుడిగా కొట్నూరు చలపతి

విశాలాంధ్ర - హిందూపురం : శ్రీ సత్య సాయి జిల్లా రైతు సంఘం జనరల్ బాడీ సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశంలో శ్రీ సత్య సాయి జిల్లా ఏపీ రైతు సంఘం నూతన ఉపాధ్యక్షులుగా కొట్టూరు గణపతిని ఏకగ్రీవంగా పందుకున్నారు. ఈ ఎన్నికకు సహకరించిన సీపీఐ జిల్లా కార్యదర్శి యం.వేమయ్య యాదవ్ తోపాటు ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం రాష్ట్ర నాయకులు ధన్యవాదాలు తెలియజేస్తున్నానని, కొట్నూరు చలపతి తెలియజేశారు.

గండి పూడ్చివేతకు వైసీపీ నాయకులు కృషి

విశాలాంధ్ర - అగళి : అగళి చెరువు మరువుకు గండిపడడం తో ఎంపీపీ రేణుక కామరాజు ఆధ్వర్యంలో మండల వైకాపా నాయకులు గండిని పూడ్చడానికి

గురువారం శ్రీకారం చుట్టారు. గత మూడు నెలల కింద అగళి చెరువు నిండిమరువ పారడంతో రైతుల్లో ఆనందోత్సవాలు వెల్లి విరిసాయి. ఉన్నపలంగా మరువ పక్కనే చెరువుకు గండిపడివృధా అవుతున్న నీటిని గమనించి స్థానిక సర్పంచ్ లక్ష్మమ్మ హనుమంతరాయప్ప గండి పూడ్చడానికి ఇసుక బస్తాలు రాళ్లు వేసి పూడ్చారు. మండల కన్వీనర్ మహేంద్ర, రాగినింగనపల్లి సర్పంచ్ రంగప్ప, ఎంపీటీసీ మంజుల సతీష్ గౌడ్, సీనియర్ నాయకులు గోవిందప్ప, రంగేగౌడ్, నియోజకవర్గ సోషల్ మీడియా కో కన్వీనర్ లింగరాజు, ఉప సర్పంచ్ మంజునాథ్, డ్రైవర్ కృష్ణ, వాటర్ మెన్ కృష్ణ, ఇరిగేపల్లి దేవరాజ్, స్థానిక రైతులు, గ్రామస్తులు, ప్రస్తుతం గండిని పూడ్చుతున్నారు.

అక్రమాలకు పాల్పడుతున్న ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ సబ్ కలెక్టర్ కు గురువారం ఏఐఎస్ఎఫ్ నాయకులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది.

ఈసందర్భంగా ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి అరుణ్ రెడ్డి మాట్లాడుతూ పెనుకొండ జూనియర్ కళాశాలలో పని చేస్తునట్టువంటి ఎఫ్ఎసి ప్రిన్సిపాల్ బషీర్ అహమ్మద్ అక్రమాలకు అడగా మారారు. కళాశాలలో విద్యార్థుల నుంచి యూనిఫారం, ఐడెంటిటీ కార్డు పేరుతో ఒక్కొక్కవిద్యార్థి నుంచి 1300 వరకువసులు చేస్తున్నారు. నాసిరకం బట్ట తీసుకువచ్చి విద్యార్థులకు 1100 కు అమ్ముతూ సోముచేసుకుంటున్నారు. దీని మీద ప్రశ్నించిన విద్యార్థులకు తన రూం కు పిలిపించుకొని విద్యార్థులను బెదిరిస్తున్నారు. ప్రిన్సిపాల్ పై వచ్చిన ఆరోపణలను విచారించడానికి వచ్చిన డివి ఈవో సరియిన రీతిలో విచారించ కుండా కళాశాల ప్రిన్సిపల్కి మరియు ఉపాధ్యాయులకు రాజీ కుదిర్చి ,విద్యార్థుల సమస్యలు తీర్చకుండా అలాగే విద్యార్థుల ను విచారించకుండా వెళ్లిపోయారు. ప్రభుత్వ కళాశాలలో చదివే విద్యార్థులు అందరు పేద విద్యార్థులు అటువంటి విద్యార్థులతో డబ్బు వసులు చేస్తున్న ప్రిన్సిపల్ పై విద్యార్థులతో విచారించి, ప్రిన్సిపల్ పై శాఖ పరమైన చర్యలు తీసుకొని, విద్యార్థుల నుంచి వసులు చేసిన సొమ్మును తిరిగి విద్యార్థులకు అందించే విదంగా చర్యలు తీసుకోవాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య గా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పెనుకొండ ఏ ఐ ఎస్ ఎఫ్ నాయకులు రమేష్, ఆశీఫ్, హరీష్ మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

దాడికి తహసిల్దార్ బాధ్యత వహించాలి

విశాలాంధ్ర-గోరంట్ల: మండల పరిధిలోని జనసైనికులు సురేష్ పై జరిగినటువంటి దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దీనికి పూర్తి బాధ్యత తహసిల్దార్ వహించాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. గోరంట్ల ఎమ్మార్వో ఆఫీస్ ప్రాంతంలో మూడు ఎకరాలు ప్రభుత్వ భూమి కబ్జా చేస్తూ రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నటువంటి కొంత మంది వైసీపీ నాయకులకు వ్యతిరేకంగా న్యాయపరమైన సమస్యలను ప్రశ్నించినందుకు జనసేన నాయకుడు సురేష్ పై కులం పేరుతో దూషించి, అతనిపై దాడి చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా సిపిఐ బృందం గోరంట్ల మండలంలో ఆయన ఇంటికి చేరి పరామర్శించారు. సురేష్ పై జరిగినటువంటి దాడులు తీవ్రంగా ఖండిస్తూ సురేష్ పై దాడి చేసిన వారిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసి వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని మరి అదే విధంగా ఎమ్మార్వో

ఆఫీస్ కూతవేటు దూరంలో ఉన్నటువంటి స్థలాన్ని కబ్జా చేస్తుంటే చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నటువంటి ఎమ్మార్వో పై కూడా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. సురేష్ కుటుంబానికి సిపిఐ భారత కమ్యూనిస్టు పార్టీ అండగా ఉంటుందని, ఇలాంటి దాడులు జరగకుండా పోలీసు వారు వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ డివిజన్ కార్యదర్శి శ్రీరాములు, మండల కార్యదర్శి సుధాకర్, మండల సహాయ కార్యదర్శి సురేష్, మహేష్ జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఇతర రాష్ట్రాల నుండి జీవనోపాధి నిమిత్తం ధర్మవరమునకు వచ్చి, అనుకోకుండా గుండెపోటుతో మధ్యప్రదేశ్ కు చెందిన ఓ మహిళ మృతి చెందింది.

ఇందులో భాగంగానే మధ్యప్రదేశ్ రాష్ట్రం భోపాల్ జిల్లా సుగాలియా గ్రామానికి చెందిన కాయ్ బాయ్ అనే మహిళ (52), భర్త పప్పా తోపాటు ఇద్దరు బిడ్డలతో నెల కిందట ధర్మవరం లోని ఎర్రగుంట క్రాస్ వద్ద కమ్మరి పని నిమిత్తం వచ్చారు. అంతలో బుధవారం రాత్రి కాయ్ బాయ్ కు గుండెపోటు రావడంతో మృతి చెందింది. మృతదేహంతో వారి బంధువులు రోదిస్తున్న ఘటన సమాచారాన్ని 25 వ వార్డు కౌన్సిలర్, సూపర్ స్టార్ కృష్ణ అండ్ మహేష్ ఫ్యాన్స్ అధ్యక్షులు మేడాపురం వెంకటేష్ తెలిపారు. తదుపరి మేడాపురం వెంకటేష్ అక్కడకు చేరుకొని, తన వంతుగా పదివేల రూపాయల నగదును ఆర్థిక సహాయాన్ని అందించారు. అనంతరం మృతి చెందిన కుటుంబ సభ్యులు మేడాపురం వెంకటేసుకు కృతజ్ఞతలు తెలియజేశారు. అంతేకాకుండా మేడాపురం వెంకటేష్ మాట్లాడుతూ మృతి చెందిన కుటుంబానికి మధ్యప్రదేశ్ ప్రభుత్వం ద్వారా వచ్చు ఆర్థిక సహాయం గూర్చి కూడా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, నాగేంద్ర, శేఖర్, ఈశ్వరయ్య, నారాయణరెడ్డి, మల్లికార్జున రెడ్డి, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీగా ప్రమాణ స్వీకారం

విశాలాంధ్ర-చెన్నై కొత్తపల్లి: రాప్తా నియోజకవర్గం చెన్నై కొత్తపల్లి మండల అధ్యక్షురాలుగా నూతన ఎంపీపీగా గంగినేపల్లి ఎంపీటీసీ మజ్జిగ అంజలి ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి బీసీలకు అత్యధిక ప్రాధాన్యత కల్పించాడన్నారు. అయితే ప్రతిపక్షాలు దీన్ని జీర్ణించుకోలేక లేనిపోని విమర్శలకు పాల్పడుతున్నారన్నారు. కన్వీనర్ నర్సిరెడ్డి, సీనియర్ నాయకుడు సత్యనారాయణ రెడ్డి, జడ్పిటిసి గోవిందరెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి, హనుమంత రెడ్డి, శ్రీని వాస్ రెడ్డి, ఎర్రోనిపల్లి నారాయణస్వామి, సికె పల్లి మాజీ సర్పంచ్ కృష్ణారెడ్డి సర్పంచులు, ఎంపీటీసీలు హాజరయ్యారు.

...టీడీపీ గెలిచి తీరాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: వైసిపి అరాక అరాచకాలకు చెక్ పెట్టేందుకే తెలుగుదేశం పార్టీ గెలిచి తీరాలని టిడిపి ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. ఈ సందర్బంగా గురువారం"ఇదేం కర్మ- మన రాష్ట్రానికి"కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని 19,20 వార్డులలో పరిటాల శ్రీరామ్తో పాటు నాయకులు, కార్యకర్తలు ఇన్చార్జి నాయకులు పర్యటించారు. వార్డులలో ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఇంటింటికి ప్రజా వ్యతిరేక విధానాలను వివరించారు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రజలు ఎలా ఉండేవారు, ఇప్పుడు ఎలా ఉందన్నది వారు ఆరా తీశారు. అంతేకాకుండా స్థానిక సమస్యలపై నేతలు ఎలా

స్పందిస్తున్నారనేది కూడా తెలుసుకున్నారు. పురుషోత్తం గౌడ్, కమతం కాటమయ్య, పరిసే సుధాకర్, పని కుమార్, మారుతి స్వామి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, బోయ రవిచంద్ర, బిరే శ్రీనివాసులు, గొట్లురు అనిల్, సాహెబ్బి, బిబి లతోపాటు అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడా పోటీలలో సత్తా చాటిన విద్యార్థులు

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: ఎస్కే యూనివర్సిటీ పరిధిలోని అంతర్ కళాశాలల గ్రూప్- సి క్రీడా పోటీలలో ధర్మవరం పట్టణానికి చెందిన కే హెచ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు సత్తా చాటారని కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి

పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం వారు మాట్లాడుతూ ఈనెల 6, 7వ తేదీలలో ఉరవకొండ డిగ్రీ కళాశాలలో జరిగిన క్రీడా పోటీలు అత్యంత ఉత్సాహపరతంగా నిర్వహించబడ్డాయని, సెమీఫైనల్స్ లో ఎస్ఎస్బిఎన్ జట్టుతో ధర్మవరం డిగ్రీ విద్యార్థులు తలబడి,5-1 స్కోరుతో ఓడించి, ఫైనల్లో ఆర్ట్స్ కళాశాల తో జరిగిన హోరాహోరీ మ్యాచ్లో ఓటమితో ద్వితీయ స్థానంలో నిలిచిందని తెలిపారు. ద్వితీయ స్థానం లో నిలిచిన జట్టు క్రీడా కారులు కెప్టెన్ ఎం. రాజేష్, ఎస్. మద్దిలేటి, ఎస్. అనిల్ కుమార్, డి. వంశీకృష్ణ, ఎస్. కాసిం,కే. సాయి, పీ. నాగరాజు, ఎం. మారుతి, ఎం. జగదీష్, ఎం. చంద్రమోహన్, పి. శ్రీనివాసులు, ఏ. అనిల్ కుమార్ ,జి. మహేష్ లు ఉన్నారు. ఈ సందర్భంగా ఈ క్రీడాకారులను ప్రిన్సిపాల్ తో పాటు వైస్ ప్రిన్సిపాల్ జీవన్ కుమార్, ఫిజికల్ డైరెక్టర్ ఆనంద్, అధ్యాపకులు చిట్టెమ్మ, షమీముల్లా, కిరణ్ కుమార్, గోపాల్ నాయక్, పావని, భువనేశ్వరి, పుష్పావతి, గౌతమి, రామ్మోహన్ రెడ్డి తదితర అధ్యాపక, అధ్యాపకేతర బృందం వారు క్రీడా విద్యార్థులను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు.

హెచ్ఐవి పై అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తలుపుల: స్థానిక మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలి నందు ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ప్రాజెక్టు డైరెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ,జిల్లా ఎయిడ్స్ నివారణ నియంత్రణ విభాగం ఆధ్వర్యంలో కళాకారుల ద్వారా తలపులలో హెచ్.ఐ.వి/ఎయిడ్స్ పై వీధినాటక రూపంలో అవగాహన కల్పించడం జరిగింది. ఇందులో భాగంగా హెచ్.ఐ.వి./ ఎయిడ్స్ గురించి తెలియజేస్తూ హెచ్.ఐ.వి. కేవలం 4 రకాలుగా వస్తుందని, సురక్షితంకానీ లైంగిక సంబంధాల ద్వారా, కలుషిత సూదులు సిరంజీల ద్వారా, కలుషిత రక్త మార్పిడి ద్వారా, హెచ్.ఐ.వి. సోకిన తల్లి నుండి బిడ్డకు వస్తుందని చెప్పారు. అలాగే హెచ్.ఐ.వి. వచ్చినప్పుడు తీసుకోవలసిన జాగ్రతలు మరియు, హెచ్.ఐ.వి. ఉన్న గర్భిణీ స్త్రీల నుండి పుట్టబోయే బిడ్డలకు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి అవగాహన కలిగించారు. యువతకు హెచ్.ఐ.వి గురించి అవగాహన లేకపోవడం సామాజిక మాధ్యమాలు, చెడు సహవాసాల కారణంగా హెచ్.ఐ.వి కి ఎలా గురి అవుతుంటారో వీధి నాటక రూపంలో కళ్ళకు కట్టినట్లు చూపించారు. కార్యక్రమం లో జన జాగృతి సిబ్బంది ప్రాజెక్ట్ ఓ ఆర్ డబ్ల్యు ఆర్ ప్యారి, పి ఈ సావిత్రి, ఒబులమ్మ పాల్గొన్నారు.

ఎఫ్ఏసి తహసిల్దారుగా బాధ్యతల స్వీకరణ

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దారుగా విధులు నిర్వర్తిస్తున్న నీలకంఠారెడ్డి కొన్ని అనివార్య కారణాల వలన సెలవులోకి వెళ్లారు. దీంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారము నుండి ఫుల్ అడిషనల్ ఇన్చార్జిగా (ఫ ఏ సీ) యుగేశ్వరి దేవి బాధ్యతలను స్వీకరించారు. ప్రస్తుతం వీరు బత్తలపల్లి తాసిల్దారుగా కూడా విధులు నిర్వర్తిస్తున్నారు. అనంతరం యుగేశ్వరి దేవి మాట్లాడుతూ మండల ప్రజలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ, సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేస్తానని తెలిపారు. ప్రతి సోమవారం స్పందన కార్యక్రమాన్ని నిర్వహించి, అవకాశం గల వాటి ఫిర్యాదులకు వెంటనే పరిష్కరించగలనని తెలిపారు. తోటి అధికారులు, సిబ్బందితో తాను తహసిల్దార్ కార్యాలయాన్ని మరింత అభివృద్ధి బాటలో నడుపుతానని తెలిపారు. తదుపరి కార్యాలయ అధికారులు, సిబ్బంది, వీఆర్వోలు, విఆర్ఏలు బొకేలు ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

అటవీ శాఖ అధికారులకు నెమలి అప్పగింత

విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలోని పల్లవాండ్లపల్లి గ్రామ సమీపంలో మామిడి తోటలో పనిచేస్తుండగా నెమలి కనిపించడంతో పూల బజారు చెందిన బాబ్జాన్ నెమలిని తీసుకొని నేరుగా స్థానిక పోలీస్ స్టేషన్ లో అందజేశారు.

జమేధర్ రవికాంత్ ఫారెస్ట్ అధికారులు తెలియజేసి బీట్ ఆఫీసర్ నరసింహ మూర్తికి నెమలిని అందజేయడంతో ఆయన నెమలికి వైద్య పరీక్షలు నిర్వహించిన అనంతరం అటవీ ప్రాంతంలోకి వదులుతామని ఫారెస్ట్ అధికారులు తెలిపారు.

సుస్థిర పరిపాలన లక్ష్యాలపై ప్రణాళిక

విశాలాంధ్ర-చిలమత్తూరు: మండల కేంద్రంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం ఎంపీడీవో రామ్ కుమార్, తహసిల్దారు నాగరాజు ఆధ్వర్యంలో 2023-24 సంవత్సరాలకు గ్రామాల అభివృద్ధి సుస్థిర పరిపాలన అందించాలని నెపంతో ప్రణాళిక సిద్ధం చేయుటకు గ్రామ అభివృద్ధికి సంబంధించిన అధికారులు, ఎంపీటీసీలు, సర్పంచులు, సచివాలయ ఉద్యోగులతో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో దేమకేతేపల్లి, సోమగట్ట వీరాపురం, టేకులోడు పంచాయతీల సర్పంచులు ఎంపీటీసీలు అన్ని శాఖల అధికారులు హాజరైనారు.

పట్టభద్రుల ఓటర్లకు నమోదు చేసుకోండి



విశాలాంధ్ర-తలుపుల: మండల పరిధిలోని పట్టభద్రులు ఇంకా ఎవరైనా దరఖాస్తు చేసుకోకుండా ఉంటే అలాంటివారు శుక్రవారం చివరి తేదీ అని దరఖాస్తు చేసుకోవాలని ఎంపీపీ మహమ్మద్ రఫీ నాయక్ అన్నారు. త్వరలోనే పట్టభద్రుల ఎన్నికలు జరుగుతాయని, వాటిని ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు.

తిమ్మాపురంలో సత్య సాయి సత్సంగ సమావేశం

విశాలాంధ్ర-రొద్దం: మండల సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో గురువారం తిమ్మాపురం గ్రామంలో 229 పౌర్ణమి సత్సంగ సమావేశం నిర్వహించారు. మొదటగా పల్లకి ఉత్సవంలో గ్రామ సంకీర్తన బాలవికాస్ పిల్లలచే వేద పఠనం, శ్రీ భగవాన్ సత్యసాయి సామూహిక అష్టోత్తర, తండులార్చన అనంతరం సి వై రవిచంద్ సత్యసాయి ఆధ్యాత్మిక ఉపన్యాసకులు, సత్సంగ సమావేశంలో మాట్లాడారు. మండలంలోని సత్య సాయి భజన మండలు భజనలునిర్వహించి మహా మంగళ హారతి నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తునసత్యసాయి భక్తులు పాల్గొన్నారు.

ఎఫ్ ఐ ఆర్ నమోదు చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: తమిళనాడు రాష్ట్రం కోయంబత్తూరు కు చెందిన కౌశిక్ ప్రైవేట్ అనే వ్యక్తిపై వెంటనే ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని, సుప్రీం కోర్ట్ ఆదేశాలను సత్వరంగా అమలు పరచాలని మానవ హక్కుల సంఘం జాతీయ కార్యదర్శి నాయని గారి నర్సింహారెడ్డి చైర్మన్ కాసాల కోనయ్య లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముత్యాలమ్మ ఎంటర్ప్రైజెస్ ధర్మవరం ద్వారా జెసిబి వాహనాలను వారి కంపెనీ కొరకు లీజుకు ఇవ్వడం జరిగిందని, అగ్రిమెంట్ కూడా రాసుకోవడం జరిగిందన్నారు.

శిక్షణా తరగతులు అభివృద్ధి ప్రణాళికకు ఉపయోగకరం

విశాలాంధ్ర-ధర్మవరంటౌన్: గ్రామాల అభివృద్ధి ప్రణాళిక కు శిక్షణా తరగతులు ఉపయోగ కరంగా ఉంటాయని ఇన్చార్జ్ ఎంపీడీవో మమతా దేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మండల పరిషత్ కార్యాలయంలో వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులకు ఎంపీపీ రమాదేవి అధ్యక్షతన రెండు రోజులపాటు అవగాహన సదస్సులను నిర్వహించారు. తదుపరి మమతా దేవి మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి ప్రణాళిక తయారు చేయటానికి తీసుకోవలసిన పద్ధతులు, అమలుపరచాల్సిన అంశాలపై తగిన సూచనలను ఇవ్వడం జరిగిందన్నారు. మండలంలోని ఏలుకుంట్ల, నేలకోట, దర్శనమల, తుమ్మల, పోతుల నాగేపల్లి, మల్లా కాలువ సచివాలయ సిబ్బంది, గ్రామ పంచాయితీ అధికారులు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పరిపాలన అధికారి రామచంద్ర, మండలంలోని సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ, మండల స్థాయి వివిధ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

బిసిలకు పెద్దపీట వేసిన ఘనత వైసీపీదే..!

విశాలాంధ్ర-చెన్నేకొత్తపల్లి: ఇదేం కర్మరా కాదు...మాకేం కర్మరా బాబు అని పరిటాల కుటుంబం అంతర్గతంగా వాపోతోందని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. గురువారం చెన్నేకొత్తపల్లి ఎంపిపిగా మజ్జిగ అంజలి

ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ బిసిలకు పెద్దపీట వేసిన ఘనత వైఎస్సార్‌సిపికే దక్కుతుందన్నారు. తెలుగుదేశం పార్టీ బిసిలను కేవలం ఓటు బ్యాంకుగా వాడుకుంది మండల కన్వీనర్ బాబు నర్సిరెడ్డి, జడ్పీటీసీ మెట్టు గోవిందరెడ్డి, వైసీపీ సీనియర్ నాయకుడు సత్యనారాయణ రెడ్డి, న్యామద్దల రామకృష్ణారెడ్డి, చిన్నపల్లి హనుమంత రెడ్డి, మాడెం కృష్ణారెడ్డి, ఎస్టిడి శ్రీనివాస్ రెడ్డి, ఎర్రోనిపల్లి నారాయణస్వామి లతోపాటు పలువురు , సర్పంచులు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొన్నారు..